ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అన్నమయ్య
జిల్లా వార్తలు
7
శుక్రవారం 11 అక్టోబరు 2024

రెఫరల్ ఆస్పత్రి

- పేరుకే పెద్దాస్పత్రి.. చిన్న రోగానికైనా రెఫరే గతి
- క్యాజువాలిటీలో జూనియర్ డాక్టర్లకు విధులు
- ఖాళీగా ప్రొఫెసర్ల కాలక్షేపం
- ఎమ్మెల్యే ఆదేశించినా మారని వైద్యుల తీరు



క్యాజువాలిటీలో రికార్డులు రాస్తున్న నలుగురు నర్సులు


స్లిప్పులు తీసుకోవడానికి వేచి ఉన్న రోగులు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 10: మదనపల్లె సర్వజన బోధనాస్పత్రి పేరుకే పెద్దాస్పత్రి కానీ అత్యవసర చికిత్సలకు వచ్చే రోగుల్లో చిన్న రోగమైనా తిరుపతికి రెఫర్ చేసేస్తున్నారు. ఇక్కడ అత్యవసర విభాగంలో సీనియర్ వైద్యులకు విధులు కేటాయించకపోవడంతో జూనియర్ డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర చికిత్సలకు వచ్చే రోగులకు జూనియర్ డాక్టర్లే గతిగా పరిస్థితి మారింది. అంతేకాకుండా నిత్యం 1200పైగా అవుట్‌పేషెంట్లు వచ్చే ఈ ఆస్పత్రి నిర్వహణపై ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పలుమార్లు సూచనలు, సలహాలు ఇచ్చినా వాటిని ఇక్కడి అధికారులు పెడచెవిన పెడుతున్నారు.

20 మండలాలకు ఈ ఆస్పత్రే దిక్కు

మదనపల్లె డివిజన్‌లోని మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలల్లోని 20 మండలాల్లో ప్రజలకు ఏదేని అత్యవసర చికిత్సలు అవసరమైనా మదనపల్లె సర్వజన బోధనాస్పత్రికి రావాల్సిందే. అన్నమయ్య జిల్లాలోనే అతి పెద్దదైన ఈ ఆస్పత్రి గతంలో జిల్లా వైద్యశాల హోదాలో 150 ఇన్‌పేషెంట్ పడకలు ఉండేవి. ఇటీవల మెడికల్ కాలేజీకి అనుసంధానం చేయడంతో సర్వజన బోధనాస్పత్రి హోదాకు పెరిగింది. దీంతో ఇక్కడ 420 మందికి ఇన్‌పేషెంట్లు అవసరమయ్యే పడకలను ఏర్పాటు చేశారు. క్యాజువాలిటీ (అత్యవసర వైద్యసేవలు) విభాగంలో 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఇలాంటి విభాగంలో నాలుగు నెలలుగా జూనియర్ వైద్యులనే విధుల్లో ఉంచుతున్నారు. ఆరోగ్యం సీరియస్‌గా ఉండే రోగులు వస్తే పెద్ద అనుభవం లేని వీరు తిరుపతికి రెఫర్ చేసేస్తున్నారు. వాస్తవంగా మెడికల్ కాలేజీకి అనుసంధానంగా 30 మందికి పైగా సీనియర్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు (వైద్యులు) ఇక్కడికి బదిలీపై వచ్చారు. వీరందరూ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆదేశానుసారం పనిచేస్తారు. సర్వజన బోధనాస్పత్రి మాత్రం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.ఎస్.రాజు పర్యవేక్షణలో వైద్య సేవలు అందుతున్నాయి. ఈ క్రమంలో సీనియర్ వైద్యులను క్యాజువాలిటీ విధులకు కేటాయించకపోవడంతో అసలు సమస్య వస్తోంది. వారందరూ ఎటువంటి విధులు లేక ఖాళీగా కాలక్షేపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

సర్వజన బోధన అస్పత్రిలో పాడైపాయిన నేమ్ బోర్డు


పాత నిధులతో

వందల మందికి చికిత్సలు ఎలా..?

మదనపల్లె జిల్లా వైద్యశాల హోదాలో ఉన్నపుడు ప్రతి నెలా విడుదలయ్యే నిధులే ఇప్పుడు కూడా మంజూరవుతున్నాయి. అప్పట్లో కేవలం 150 మంది ఇన్‌పేషెంట్లకు చికిత్సలకు అవసరమయ్యే మందులు, ఇంజెక్షన్లు, వైద్య పరీక్షలు తదితర సేవలకు ఈ నిధులు సరిపోయేవి. ఇప్పుడు చూస్తే సర్వజన బోధనాస్పత్రి స్థాయి పెరిగే సరికి నిత్యం 200 నుంచి 250 మంది ఇన్‌పేషెంట్లు చికిత్స పొందుతున్నారు. దీంతో వీరికి వైద్యసేవలందించేందుకు అవసరమయ్యే మందులు, ఇతర సామాగ్రి కొనుగోలుకు పాత నిధులు సరిపోవడం లేదు. ఈ క్రమంలో రోగులు సొంత డబ్బులతో బయట మందుల దుకాణాల్లో దూది, పత్తి, ఇతర వైద్యపరికరాలు కొనుగోలు చేయాల్సి వస్తోంది.

గైనిక్ డాక్టర్ల కొరత.. స్కానింగులు లేవు

మదనపల్లె సర్వజన బోధనాస్పత్రిలో గైనిక్ డాక్టర్ల కొరత ఉంది. నిత్యం ఇక్కడికి పదుల సంఖ్యలో గర్భిణులు కాన్పుకు వస్తున్నారు. 24 గంటలూ ఇక్కడ గైనిక్ డాక్టర్లు అందుబాటులో ఉండాలి. కేవలం ఐదుగురు మాత్రమే గైనిక్ డాక్టర్లు ఉండటంతో కాన్పులు కష్టమవుతున్నాయి. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు నివేదికలు పంపారు. రోడ్డు ప్రమాదంలో కాళ్లు, చేతులు విరగ్గొట్టుకున్న వారికి స్కానింగ్, ఎక్స్‌రే తీయాలంటే ఆర్థోపెడిక్ విభాగంలో స్కానర్ లేదు. అప్పుడప్పుడు ఎక్స్‌రే పనిచేయడం లేదు. ఇదిలా ఉండగా గుండె జబ్బుతో రోగి వస్తే ఈసీజీ తీయడానికి ఈసీజీ పేపర్ల కొరత ఉంది.

ప్రైవేటు సీటి స్కానర్స్ దిక్కు

మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సీటి స్కాన్ తీయాలంటే ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై ఆధారపడాల్సి వస్తోంది. అలాగే కొంత మంది రోగులకు వైద్యులు అవసరం ఉన్నా, లేకపోయినా సీటి స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్‌లు రాసిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేటు స్కానింగ్ సెంటర్‌ల నిర్వాహకులు ఇక్కడి కొంతమంది వైద్యులకు మామూళ్లు ఇస్తున్నారని, అందుకే ప్రైవేటుకు రెఫర్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఆస్పత్రి నిర్వహణ గాడిలో పెడతాం..



ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటా. మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన సేవలను రోగులకు అందేలా చర్యలు చేపడతాం. సీనియర్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూస్తాం. ప్రతి రోగికి వైద్యం అందేలా చూస్తాం. క్యాజువాల్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. అధునాతన పరికరాల కోసం ప్రభుత్వానికి అనుమతి కోసం ప్రతిపాదనలు పంపుతాం.

- ఎంఎస్ రాజు, మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, మదనపల్లె


అత్యవసర విభాగంలో వైద్యం అందిస్తున్న సర్వజన బోధనాస్పత్రి ట్యూటర్లు

సీటీఎం రోడ్డు కల్యాణమండపం ఎదుట వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు


మదనపల్లెలో పెద్దఎత్తున కార్డెన్ సెర్చ్

- 9 చోట్ల 500 మంది పోలీసులతో తనిఖీలు
- రికార్డులు లేని వాహనాలు సీజ్
- 500 లీటర్ల సారా ఊట ధ్వంసం

మదనపల్లె టౌన్, అక్టోబరు 10: మదనపల్లె పట్టణంలో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు నేరాలు అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజాము నుంచి మదనపల్లె పట్టణంలోని టూటౌన్ స్టేషన్ పరిధిలోని 9 చోట్ల పెద్దఎత్తున కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఇద్దరు డీఎస్పీలు, 11 మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, 390 మంది పోలీసు కానిస్టేబుళ్లతో తొమ్మిది ప్రాంతాల్లో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా రామారావుకాలనీ, గౌతమినగర్, ముజీబ్‌నగర్, బాలాజీనగర్, చీకిలగుట్ట, శివాజీనగర్, విజయనగర్‌కాలనీ, గొల్లపల్లె ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మొత్తం 149 వాహనాలను తనిఖీ చేసి, రికార్డులు లేని వాహనాలను పోలీసుస్టేషన్‌కు తరలించారు. దీంతో పాటు నాటుసారా, గంజాయి ఆనవాళ్ల కోసం వెతికారు. నలుగురు అనుమానితులను స్టేషన్‌కు తీసుకొచ్చి విచారిస్తున్నారు.

పట్టణంలో పలువురు పరార్..!

మదనపల్లె పట్టణంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించేందుకు జిల్లాలోని రాయచోటి, రాజంపేట, పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లోని 500 మంది దాకా పోలీసులను గురువారం తెల్లవారుజాము 4 గంటలకు మదనపల్లె చేరుకోవాలని పోలీసులకు ఆదేశాలు వచ్చాయి. ఈ విషయం ఈనోటా ఆనోటా వినిపిస్తూ బుధవారం మదనపల్లె పట్టణంలో వ్యాపించింది. పెద్దఎత్తున పోలీసులు మదనపల్లెకు వస్తున్నారని, ఏదో పెద్ద ఉపద్రవం ముంచుకొస్తోందని కొందరు భావించారు. అంతేకాకుండా ఇది వరకు పలు కేసుల్లో ఉన్న వైసీపీ పెద్దలు, నాయకులు, చోటామోటా నాయకులు ఈ విషయం తెలుసుకుని రాత్రికి రాత్రే మదనపల్లె వదిలి పరారయ్యారని తెలిసింది. తీరా చూస్తే పోలీసులు కార్డెన్ సెర్చ్ చేసేందుకు వచ్చారని తెలుసుకున్నాక, ఊపిరి పీల్చుకుని పరారైన వారు తిరిగి మదనపల్లెకు చేరుకున్నారు.

క్రీడా స్థలం కొనుగోలుకు చెక్కు అందజేత


చెక్కును అందిస్తున్న కళ్యాణం శివశ్రీనివాస్

రైల్వేకోడూరు, అక్టోబరు 10: మండలంలోని మైసూరివారిపల్లెలో క్రీడా స్థలం కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తన ట్రస్ట్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ నుంచి రూ.60 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. గురువారం విజయవాడలో స్థల కొనుగోలుకు సంబంధించి చెక్కును స్థల విక్రేతలైన పద్మావతి కుమారులు వెంకటేష్, చంద్రశేఖర్‌లకు జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్ అందజేశారు. మైసూరివారిపల్లెలో క్రీడా ప్రాంగణాన్ని సమకూర్చినందుకు పవన్‌కళ్యాణ్‌కు యువకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ములకలచెరువు మార్కెట్ కమిటీ కార్యాలయం


జయ..జయహే.. మహిషాసుర మర్దిని..

- వేడుకగా శరన్నవరాత్రి ఉత్సవాలు


నందలూరులో మహిషాసురమర్దిని


మదనపల్లెలోని సోమేశ్వరస్వామి ఆలయంలో బాలత్రిపురసుందరిదేవి అలంకారం


రాయచోటి వీరభద్రాలయంలో ..


రైల్వేకోడూరులో..


దుర్గాదేవిగా గుర్రంకొండ రెడ్డెమ్మ తల్లి


రాజంపేటలో మహిషాసురమర్దిని అలంకారం

రాయచోటిటౌన్, అక్టోబరు 10: మహిషాసుర మర్దిని మమ్మల్ని రక్షించుమమ్మా అంటూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లాల్లో పలు ఆలయాల్లో అమ్మవారిని భక్తులు శరణు కోరారు. రాయచోటి పట్టణంలోని పలు ఆలయాల్లో వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో భద్రకాళీ అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గుర్రంకొండ మండలం చెర్లోపల్లె రెడ్డెమ్మ అమ్మవారు గురువారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లెలో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో గురువారం రాత్రి మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రైల్వేకోడూరు ఆర్యవైశ్య సమాజంలో మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శివాలయంలో కొలువుదీరిన పార్వతీ దేవి అమ్మవారు గురువారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాజంపేట మండల పరిధిలోని వెంకటరాజంపేటలో కొలువైన ఉమామహేశ్వర, కనకదుర్గమ్మ గురువారం మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు. మదనపల్లెలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారికి మహిషాసురమర్దిని అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే సోమేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు బాలాత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు.


తంబళ్లపల్లెలో దుర్గాదేవి అలంకారం

మద్యం షాపుల దరఖాస్తులకు నేడు ఆఖరు

- ఎక్సైజ్‌శాఖ ఉమ్మడి కడప జిల్లా డిప్యూటీ కమిషనర్ జయరాజు

రాయచోటిటౌన్, అక్టోబరు 10: మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు శుక్రవారం ఆఖరిరోజు అని దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఉమ్మడి కడప జిల్లా డిప్యూటీ కమిషనర్ జయరాజు తెలిపారు. గురువారం ఆయన రాయచోటికి వచ్చిన సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జోగేంద్రలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన 111 మద్యం షాపులకు గానూ ఇప్పటి వరకు 1465 దరఖాస్తులు వచ్చాయని, ఈనెల 11వ తేదీ శుక్రవారం వరకు గడువు ఉందని, ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా అతి తక్కువ దరఖాస్తులు వచ్చిన రాజంపేట మున్సిపాలిటీ, రాజంపేట రూరల్, నందలూరు, రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, కలికిరి, పీలేరు మండలాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకుంటే లాటరీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. శుక్రవారం రాత్రి 7 గంటలకు అన్ని ఎక్సైజ్ స్టేషన్‌ల వద్ద ఆయా మండలాలకు సంబంధించిన మద్యం షాపులకు ఎన్ని దరఖాస్తులు వచ్చింది అనే విషయాన్ని నోటీసు బోర్డులో పెడతారని తెలిపారు. లాటరీ ద్వారా మద్యం షాపుల ఎంపిక ఉంటుందన్నారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు తక్కువ దరఖాస్తులు వచ్చిన మండలంలో దరఖాస్తు చేసుకుంటే 70 శాతం వరకు లాటరీ పద్ధతి ద్వారా షాపులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కావున జిల్లా పరిధిలోని మద్యం షాపులకు శుక్రవారం చివరిరోజు అని అవకాశం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎక్సైజ్‌శాఖ ఉమ్మడి కడప జిల్లా డిప్యూటీ కమిషనర్ జయరాజు

టమోటా మార్కెట్‌లో టాపర్..

ములకలచెరువు

- మదనపల్లెను వెనక్కి నెట్టిన ములకలచెరువు
- ములకలచెరువు మార్కెట్‌కు పోటెత్తుతున్న టమోటాలు
- సాయంత్రం మార్కెట్.. రైతులకు రోజువారీ చెల్లింపులే కారణం
- రోజువారీ టమోటాల గణాంకాల ప్రకారం టాప్ ప్లేస్‌లో ములకలచెరువు

టమోటా క్రయ విక్రయాల్లో ఆసియాలోనే అతి పెద్ద టమోటా మార్కెట్‌గా పేరొందిన మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌ను ములకలచెరువు వెనక్కి నెట్టింది. మదనపల్లె కంటే ములకలచెరువు వ్యవసాయ మార్కెట్‌కు అత్యధికంగా టమోటాలు అమ్మకానికి వస్తున్నాయి. అలాగే ఇక్కడి నుంచి అంతే పెద్ద స్థాయిలో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. జాతీయ రహదారి పక్కనే మార్కెట్ ఉండడం.. ప్రతి రోజూ సాయంత్రం జరిగే మార్కెట్ కావడం... రైతులకు ఎప్పటికప్పుడు చెల్లింపుల కారణంగా ములకలచెరువు మార్కెట్ మొదటిస్థానంలో పరుగులు తీస్తోందని మార్కెటింగ్ శాఖాధికారులు చెబుతున్నారు.

ములకలచెరువు, అక్టోబరు 10: మదనపల్లె మార్కెట్‌లో ఆసియాలోనే అత్యధికంగా టమోటా అమ్మకాలు, కొను గోళ్లు జరిగేవి. ఉదయం జరిగే ఈ మార్కెట్ దేశ, రాష్ట్రస్థాయిలో ప్రాముఖ్యత కలిగి ఉంది. అయితే మదనపల్లె మార్కెట్‌ను ఇప్పుడు ములకలచెరువు టమోటా మార్కెట్ వెనక్కి నెట్టి రికార్డు స్థాయిలో టమోటాల క్రయ, విక్రయాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభం నుంచి ములకలచెరువు మార్కెట్‌కు టమోటాలు పోటెత్తుతున్నాయి. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దతిప్పసముద్రం, బి.కొత్తకోట మండ లాలతో పాటు శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల నుంచి రైతులు సాగు చేసిన టమోటాలను అమ్ముకోవడానికి ఇక్కడికి తెస్తున్నారు. ముంబై-చెన్నై జాతీయ రహదారి పక్కనే మార్కెట్ ఉండడంతో సౌకర్యంగా ఉంటోంది. ప్రతిరోజూ ఇక్కడి నుంచి 400 నుంచి 600లకు పైగా మెట్రిక్ టన్నుల కాయలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. మదనపల్లె మార్కెట్ నుంచి కేవలం 90 నుంచి 150 మెట్రిక్ టన్నుల కాయలు ఎగుమతి అవుతు న్నాయి. దీనిని బట్టి చూస్తే ములకలచెరువు మార్కెట్ మదనపల్లెను వెనక్కి నెట్టినట్లు స్పష్టమవుతోంది.



గ్రేడు తక్కువ.. ఆదాయం ఎక్కువ

ములకలచెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం బాగున్నా ఏళ్ల తరబడిగా గ్రేడ్ పెరగడం లేదు. ములకలచెరువు మార్కెట్ కమిటీకి ప్రతి ఏటా రూ.2 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. అయితే సహాయ కార్యదర్శి హోదాలోనే ఉండిపోయింది. గ్రేడ్ పెంచితే మరింత ఆదాయం పెరిగి సిబ్బంది సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మార్కెట్ కమిటీ గ్రేడ్ పెంచాలని పంపిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా ములకలచెరువు మార్కెట్‌కమిటీ గ్రేడ్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. తద్వారా సౌకర్యాలు మెరుగుపడి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు.

భారీగా టమోటా విక్రయాలు..



ములకలచెరువు మార్కెట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా టమోటాల క్రయ, విక్రయాలు జరుగుతున్నాయి. మదనపల్లె మార్కెట్ కంటే అత్యధికంగా టమోటాలు ఎగుమతి అవుతు న్నాయి. జాతీయ రహదారి పక్కన ఉండడంతో పాటు మార్కెట్‌లో స్థలం విశాలంగా ఉండ డం, రైతులకు రోజువారీ చెల్లింపులు జరుగుతుండడంతో టమోటాల పెద్ద స్థాయిలో వస్తుండడంతో దినదినాభివృద్ధి చెందుతోంది.

- జగదీష్, మార్కెట్ కమిటీ కార్యదర్శి, ములకలచెరువు

ములకలచెరువు, మదనపల్లె మార్కెట్ల నుంచి ఎగుమతైన వివరాలు (మెట్రిక్ టన్నుల్లో..)

తేదీ	ములకలచెరువు	మదనపల్లె
అక్టోబరు 1	412	133
అక్టోబరు 2	458	84
అక్టోబరు 3	649	96
అక్టోబరు 4	483	106
అక్టోబరు 5	507	98
అక్టోబరు 6	514	110
అక్టోబరు 7	515	90
అక్టోబరు 8	504	95
అక్టోబరు 9	490	94
అక్టోబరు 10	500	116


రాజంపేట : మహాగౌరీ అలంకారంలో ఎల్లమ్మతల్లి


లక్కిరెడ్డిపల్లె: మహిషాసురమర్దిని అలంకరణలో సర్వమంగళాదేవి


సుండుపల్లె : దుర్గాదేవి అలంకరణలో కన్యాకపరమేశ్వరిదేవి


ఒంటిమిట్ట : మహిషాసురమర్దినిగా దర్శనమిస్తున్న వాసవీమాత


చిన్నమండెం : కాళీమాత ఆలయంలో కుంభంగా పోసిన మహాప్రసాదం

పాహిమాం... మహిషాసురమర్దిని

రాజంపేట టౌన్, అక్టోబరు 10: శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం రాజంపేట పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి విశేషంగా పూజలు నిర్వహించారు. వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తరించారు. ఈసందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో, చౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మన్నూరులో గల ఉదయగిరి ఎల్లమ్మ తల్లి మహాగౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వెంకటరాజంపేటలో కొలువైన ఉమామహేశ్వర కనక దుర్గమ్మ మహిషాసురమర్దిని అలంకారంలో దర్శనమిచ్చారు.

లక్కిరెడ్డిపల్లె: లక్కిరెడ్డిపల్లెలోని సర్వమంగళాదేవి, రామ లింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ శరన్నవరాత్రుల్లో భాగంగా వర్ల రఘునాథ్‌రెడ్డి, సౌభాగ్యమ్మ దంపతులు రూ.50వేలు విలువ చేసే వెండి శఠగోపురాన్ని ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డికి అందజేశారు.

రైల్వేకోడూరు : రైల్వేకోడూరు ఆర్యవైశ్య సమాజంలో మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళలు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

మహిషాసురమర్దినిగా కన్యకాపరమేశ్వరి

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామంలో వెలసిన వాసవీకన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవీమాత, మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కాళికాంబతల్లిని దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చిట్వేలి: స్థానిక శ్యామలాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో గురువారం అమ్మవారికి ఉదయం శ్యామలాంబకు అభిషేకం, నిమ్మకాయలు, వడలు, గాజులతో ప్రత్యేక అలంకారం చేశారు. వందలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఓబులవారిపల్లె: మండలంలోని పుటికివారిపల్లె, అయ్యలరాజుపల్లె, బొమ్మవరం గ్రామాల్లో దసరా నవరాత్రుల సందర్భంగా పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. .

ఒంటిమిట్ట : దసరా ఉత్సవాల్లో భాగంగా వాసవీమాత మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సాయంత్రం దున్నపోతును గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి బలి కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిన్నమండెం: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిషాసురమర్థినిగా భక్తులకు దర్శనం కల్పించారు. దేవగుడిపల్లి కాళీమాత ఆలయంలో దుర్గాదేవిగా అమ్మవారిని అలంకరించి మహాప్రసాదంతో కుంభం పోశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కుంభం పోసిన అన్నాన్ని వచ్చిన భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు.

రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో, పాతరాయచోటి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్థిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తపేట రామాపురంలో, చెక్‌పోస్టు శివాలయంలో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

సంబేపల్లె : సంబేపల్లె దేవరరాయి నల్లగంగమ్మ తల్లి, ఊటుపాలెం అనంతపురమ్మ తల్లి దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గాలివీడు : గుండ్లచెరువు పంచాయతీ పసుపులవాండ్లపల్లె సమీపంలో వెలిసిన దుర్గమ్మ దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చారు.


చిట్వేలి : ప్రత్యేక అలంకారంలో శ్యామలాంబదేవి





రాయచోటి : చెక్‌పోస్టు శివాలయంలో దుర్గాదేవి, పాతరాయచోటిలోని అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో, కొత్తపేట రామాపురంలో దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు


సంబేపల్లె : దుర్గాదేవి అలంకరణలో నల్లగంగమ్మ తల్లి


గాలివీడు :పసుపులవాండ్లపల్లిలో దుర్గామాతగా అమ్మవారు

మద్యం దరఖాస్తులకు నేడు ఆఖరు

రైల్వేకోడూరు(రూరల్) అక్టోబరు 10: మద్యం దరఖాస్తులకు శుక్రవారం (నేడు) ఆఖరి రోజు అని రైల్వేకోడూరు ఎక్సైజ్ సీఐ తులసి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మాట్లాడుతూ కోడూరు పరిధిలోని చిట్వేలి, ఓబులవారిపల్లి, కోడూరు మండలాలకు చెందిన దరఖాస్తుదారులు చివరి రోజున ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును పూర్తి చేసి నగదు చెల్లించాలన్నారు. ఎక్సైజ్ అధికారుల సంతకం లేకున్నా డ్రా తీసే ప్రదేశానికి అప్లికేషన్‌తో రావచ్చని తెలిపారు. ఆఖరి రోజు అర్ధరాత్రి వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మద్యం దరఖాస్తులు డ్రా తీసే ప్రదేశం మారిందని.. అజయ్ కన్వెన్షన్ సెంటర్ మదనపల్లె రోడ్డు రాయచోటిలో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఆరుగురు జూదరులు అరెస్ట్

వీరబల్లి, అక్టోబరు 10: మండల పరిధిలోని సంఘంవాండ్లపల్లి సమీపంలో జూదమాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ మోహన్‌నాయక్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు.. సిబ్బంది దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకుని.. వారి వద్ద నుంచి రూ.4200లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎంపీడీవోకు సన్మానం

సుండుపల్లె, అక్టోబరు 10: సాధారణ బదిలీల్లో భాగంగా సుండుపల్లెకు వచ్చిన ఎంపీడీవో ఎస్.సుధాకర్‌రెడ్డిని గురువారం ఎంపీపీ రాజమ్మ కూటమి నాయకులతో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామునాయక్, టీడీపీ నాయకులు మహబూబ్‌బాషా, దామోదర్‌నాయుడు, ఆనంద్ నాయక్, యర్రంరెడ్డి, జనసేన, బీజేపీ నేతలు వెంకట్రమణ నాయుడు పాల్గొన్నారు.

ఫ్యాన్లు వితరణ

రామాపురం, అక్టోబరు 10: బండపల్లి ప్రేమాలయానికి గురువారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 6 సీలింగ్ ఫ్యాన్లు వితరణగా ఇచ్చారు. కూన విజయ్‌కుమార్, యాదాళం రజనీశ్, కానిశెట్టి సతీశ్‌బాబు దాతృత్వంలో ఈ ఫ్యాన్లు అందజేశారు.

డ్వాక్రా సంఘాలపై రాజకీయాలు మానుకోవాలి


డీఆర్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న డ్వాక్రా సంఘాలు

రాయచోటి(కలెక్టరేట్), అక్టోబరు 10: అన్నమయ్య జిల్లాలో డ్వాక్రా సంఘాలపై రాజకీయాలు చేసి సభ్యులను, సంఘ మిత్రులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేశ్, రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. పీలేరు మండలం ముడుపుల వేముల గ్రామ పంచాయతీ వీవో సమావేశంలో గ్రూపు సభ్యుల మెజార్టీ తీర్మానం లేకుండా వీవో లీడర్లు, సంఘమిత్రలను ఇబ్బందులు పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రూపు సభ్యులతో కలిసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక అయిన డ్వాక్రా మహిళా సంఘాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా అధికారులు రాజకీయం చేస్తూ సంఘమిత్రలు, వీవో లీడర్లను, మానసిక ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని సూచించారు. వీవో మీటింగ్‌లు జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇంతవరకు పీడీ సత్యనారాయణ ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. అదేవిధంగా పీలేరు ఏపీయం జోహార్‌బాషా, డీయంజీ మధు, సీసీ చంద్రకళ, వీవో జనరల్‌బాడీ సమావేశంలో మెజార్టీ సభ్యుల తీర్మానాన్ని ఆమోదించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పీడీ సత్యనారాయణ రాజకీయాలే చేయాలనుకుంటే మొదట ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి నచ్చిన పార్టీలో చేరి రాజకీయాలు చేసుకోవాలన్నారు. పై విషయాలపై రాజకీయ జోక్యం లేకుండా సమావేశాలు జరిగేలా చూడాలని కలెక్టర్ కార్యాలయం డీఆర్‌వోకు వినతి పత్రం అందజేశారు.

అన్నమాచార్య యూనివర్శిటీలో ఉచిత కంటి పరీక్షలు

రాజంపేట, అక్టోబరు 10: స్థానిక అన్నమాచార్య యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం, డాక్టర్ అగర్వాల్ ఐ క్లీనిక్ సంయుక్తంగా గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా అగర్వాల్ ఐ క్లీనిక్ డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. విద్యార్థులు దృష్టి లోపం ప్రారంభంలోనే వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిదన్నారు. అనంతరం యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల దృష్టిలోపాన్ని నివారించవచ్చునన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ, ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ ఎల్.ఓబులపతి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలిత, డాక్టర్ బీపీ చెన్నయ్య, ఈఈఈ ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి టి.అరుణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రపంచ దృష్టి దినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, ఇంజనీరింగ్ విద్యార్థులు

ప్రపంచ దృష్టి దినోత్సవంపై ర్యాలీ

పుల్లంపేట, అక్టోబరు 10: ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా డాక్టర్ సానె శేఖర్ ఆధ్వర్యంలో గురువారం పుల్లంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు సామర్థ్యం తగ్గిపోవడం వల్ల దృష్టిలోపం ఏర్పడుతుందన్నారు. ఇవి రెండు రకాలు అన్నారు. హ్రాస్వదృష్టి, దీర్ఘ దృష్టి కటకాలు ఉపయోగించి దృష్టిలోపాన్ని నివారించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనిజ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



వరుణ్‌కుమార్ భౌతికకాయానికి నివాళులు

చిన్నమండెం, అక్టోబరు 10: రాయచోటి-గాలివీడు మార్గంలోని గోరాన్ చెరువుకు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు వరుణ్‌కుమార్ మృతదేహానికి గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు నివాళులు అర్పించారు. చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు గ్రామం జంగంపల్లెకు చెందిన వరుణ్‌కుమార్ బుధవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు గురువారం రాయచోటి ఏరియా ఆసుపత్రికి వెళ్లి వరుణ్‌కుమార్ భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు, టీడీపీ యువ నాయకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఒడిసెలవవంక గ్రామంలో వరుణ్‌కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.

'రాజకీయాలు చేస్తున్న ఏపీవోను సస్పెండ్ చేయాలి'

పెనగలూరు, అక్టోబరు 10: పెనగలూరు ఉపాధిహామీ ఏపీవో ప్రభుత్వ అధికారిగా కాకుండా ఓ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా పని చేస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు ఆరోపిస్తూ ఎమ్మెల్యే శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధిహామీ పథకంలో జరిగిన అవినీతిని సాక్ష్యాధారాలతో ప్రాజెక్టు డైరెక్టర్‌కు, జిల్లా కలెక్టర్‌కు వివరించగా.. దీనిపై పెనగలూరులో గతనెలలో జరిగిన ఉపాధిహామీ బహిరంగ సభలో డ్వామా పీడీ ఆరా తీశారు. అయితే ఏపీవోపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. మళ్లీ తనదైనశైలిలో ఇక్కడ రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకుని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఏపీవోను సస్పెండ్ చేయించాలని కోరారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు పుచ్చకాయల రవికుమార్, నాగేశ్వరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్‌లో జడ్జి తనిఖీ


కొత్తపేట బాలికల వసతి గృహంలో సమస్యలపై ఆరాతీస్తున్న జడ్జి డాక్టర్ ప్రసన్న

రాయచోటిటౌన్, అక్టోబరు 10: హైకోర్టు ఆదేశాల మేరకు వసతి గృహాల పరిశీలనలో భాగంగా గురువారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో గల వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ప్రసన్న తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వసతి గృహంలోని మరుగుదొడ్లు, గదుల తలుపులు, కిటికీలు, తాగునీటి సమస్య తదితర అంశాలపై ఆరా తీశారు. నీటిశుద్ధి యంత్రం లేకపోవడంతో బాలికలు తాగునీటిని బయట నుంచి తెచ్చుకుంటున్నట్లు పరిశీలనలో గుర్తించారు. అలాగే బాత్‌రూంలు, వంటగది, డార్మెంటు గదులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంతో పాటు మంచినీటి వసతిని కల్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. అలాగే వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై నివేదికలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె తెలియజేశారు.

రతన్ టాటా జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి : మంత్రి

రాయచోటిటౌన్, అక్టోబరు 10: ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా మృతి పట్ల రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. భారతదేశ పారిశ్రామిక రంగానికే కాకుండా ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు. ప్రస్తుత సమాజంలో యువత రతన్ టాటాను ఆదర్శంగా తీసుకుని వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలన్నారు. రతన్ టాటాకు దేశ, విదేశాల్లో ఒక గుర్తింపు ఉందని, అలాంటి వ్యక్తి మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు.

మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్

పెనగలూరు, అక్టోబరు 10 : పెనగలూరు మండల సర్వతోముఖాభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సభాభవనంలో ఎంపీపీ కొండూరు సౌందర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీడీవో విజయరావు మండల అజెండాను చదివి వినిపించారు. అనంతరం అన్నిశాఖల అధికారులు ఆయాశాఖల ప్రగతి గురించి సభ్యులకు వివరించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి.. మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాగా, మండల సర్వసభ్య సమావేశానికి టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరు కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వైస్ ఎంపీపీలు బి.రోశయ్య, జడ్పీటీసీ సభ్యుడు యూపీ సుబ్బరాయుడు, డిప్యూటీ తహశీల్దారు జ్యోతి, పెనగలూరు ఎస్‌ఐ బి.రవిప్రకాష్‌రెడ్డి, ఏఎస్‌ఐలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నివారిద్దాం..


సమావేశంలో మాట్లాడుతున్న సీపీవో రామలక్ష్మి

చిట్వేలి, అక్టోబరు 10: బాల్య వివాహాలను నివారిద్దామని సీపీవో రామలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా స్త్రీశిశుసంరక్షణ సాధికారత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిషేధ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా గురువారం చిట్వేలి గ్రామ పంచాయతీస్థాయిలో కమిటీ సమావేశం జరిగింది. ఇందులో బాల్య వివాహాలను ఎలా నిషేధించాలి, కమిటీలోని సభ్యుల బాధ్యతలపై చర్చించారు. గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఛైర్‌పర్సన్‌గా, మహిళా సంరక్షణ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. ఈ కమిటీలను గ్రామస్థాయిలో బాల్య వివాహాలను నివారించడంలో రక్షణ కవచంగా చేసుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ ఉమామహేశ్వర్‌రెడ్డి, కన్వీనర్ అమరావతి, సీడీపీవో రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఐసీడీసీ సూపర్‌వైజర్‌లు, అంగన్వాడీ వర్కర్‌లు, వీఆర్వో, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

లావాదేవీలు పారదర్శకంగా ఉండాలి

వీరబల్లి, అక్టోబరు 10: లావాదేవీలు పారదర్శకంగా ఉండాలని వెలుగు ఏపీ యం ఖాదర్‌వలి అన్నారు. గురువారం వంగిమళ్ల కస్పాలోని ఉర్దూ పాఠశాలలో జరిగిన వంగిమళ్ల గ్రామ సమాఖ్య-3 కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సంఘాల, సమాఖ్యల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతతో జవాబుదారీ తనం పెరిగి సమాఖ్యలపై సభ్యుల్లో నమ్మకం కలుగుతుందన్నారు. సమాఖ్యలోని అన్ని సంఘాలు ఏ గ్రేడింగ్‌లో ఉంటే ఎక్కువ రుణాలు మంజూరవుతాయని చెప్పారు. సీఎల్ఎఫ్ మండల కోఆర్డినేటర్ చంద్ర బ్యాంకులో అమలయ్యే పథకాల గురించి విశదీకరించారు. పుస్తక నిర్వహణ వందశాతం వసూళ్లు సక్రమంగా జరిగేలా చూడాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు రషిదా, కార్యదర్శి మునీరాబేగం, కోశాధికారి మున్నీ, వీవోఏ మసరూర్‌జహాం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గర్భవతులకు పౌష్టికాహారం తప్పనిసరి

వీరబల్లి, అక్టోబరు 10: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో అన్నదానం చేశారు. డాక్టర్ మనీషా మాట్లాడుతూ ఎంపీపీ ప్రతి నెల గర్భవతులకు ఒక రోజు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. దాతలు మరింత మంది ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌డీఎస్ సురేంద్రారెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం అందరికీ అందాలి

ఓబులవారిపల్లె, అక్టోబరు 10 : అందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఉచిత సేవలు అందిస్తుందని వైద్యాధికారులు డాక్టర్లు గురు మహేష్, దీపా తెలిపారు. ఈ సందర్భంగా అందరికీ అందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ద్వారా ఉచితంగా న్యాయసేవలు పొందవచ్చునని తెలిపారు. ఏదైన ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 నంబరుకు ఫోన్ చేయవచ్చు అన్నారు. అలాగే సమస్యను ఆన్‌లైన్‌ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. సీహెచ్ఓ నాగేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలి


హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడుతున్న జడ్జి ఆసిఫా సుల్తానా

వీరబల్లి, అక్టోబరు 10: చదువుకునే పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆసిఫా సుల్తానా పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసి... మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి.. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది కూడా విధులకు సక్రమంగా హాజరై విద్యార్థులను మంచి క్రమశిక్షణతో తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ వెంకటసుబ్బయ్యరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్లున్నా.. కన్నీళ్లే...!

- దాహార్తి తీర్చని మంచినీటి పథకం
- అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపం


వెలిగల్లు ప్రాజెక్టులో పుష్కలంగా ఉన్న నీళ్లు

గాలివీడు, అక్టోబరు 10: అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉండటమంటే ఇదేనేమో. వెలిగల్లు ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉన్నా ప్రజలకు నీటి కష్టాలు మాత్రం తప్పడం లేదు. తరాలు మారుతున్నా ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు. ప్రజలకు ఆశ చూపి అధికారంలోకి వచ్చిన అప్పటి వైసీపీ ప్రభుత్వం మంచినీటి సమస్యను తీర్చడంలో పూర్తిగా విఫలమైంది. వీటికి తోడు అప్పటి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. అధికారుల తప్పిదంతో ఉన్న నీటి పథకం ప్రజలకు దాహం తీర్చలేని స్థితిలో ఉంది. వివరాల్లోకి వెళితే... ఎక్కడో 33 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయచోటి పట్టణానికి వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా నీరు అందించిన అప్పటి ప్రభుత్వ పెద్దలు కనీసం మండలంలోని కొన్ని గ్రామాలకు కూడా పూర్తి స్థాయిలో నీటిని అందించలేకపోయారు. వారి నిర్లక్ష్యం వల్ల మండల వ్యాప్తంగా మంచినీటి సమస్య ఉంది.

పేరంపల్లె వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి పథకం పంప్‌హౌస్

దాహం తీర్చలేని మంచినీటి పథకం

వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నూలివీడు వరకు కోటి 50 లక్షల రూపాయలతో పైపులైన్ ద్వారా నీరు అందించే మంచినీటి పథకం పూర్తయింది. అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పథకం మంచినీటి సమస్యను తీర్చడంలో పూర్తిగా విఫలమైందని ప్రజలు చెబుతున్నారు. ఈ మంచి నీటి పథకం ద్వారా పేరంపల్లె, గుండ్లచెరువు, నూలివీడు పంచాయతీలోని 40 పల్లెలకు నీరు అందించడానికి ఏర్పాటు చేశారు.

ఈ గ్రామాలకు నీరు అందించడానికి పేరంపల్లె వద్ద పంపుహౌస్‌ను కూడా నిర్మించారు. అయితే ఈ గ్రామాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపులైన్ 140 ఎంఎం ఉండడం వల్ల అందులో వచ్చే నీరు కనీసం ఒక గ్రామానికి కూడా సరిపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పై మూడు పంచాయతీల్లోని 40 పల్లెల్లో 70 వేలకు పైగా జనాభా కలరు. సాధారణంగా (ఆర్‌డబ్ల్యుఎస్) అధికారుల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తికి రోజుకు 40 లీటర్లు అవసరమవుతాయి. ఈ లెక్కన 7 వేల మంది ప్రజలకు రోజుకు 2 లక్షల 80 వేల లీటర్లు నీళ్లు అవసరమవుతాయి. కానీ ఈ పథకం ద్వారా (పైపులైను ద్వారా) కనీసం సగం కూడా నీళ్లు సరఫరా కాలేదు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్ల ఈ మంచినీటి పథకం పరివాహక పల్లెల్లో కూడా నీటి సమస్య ఏర్పడింది. నూలివీడు, గుండ్లచెరువు, పేరంపల్లె పంచాయతీల్లో ఎంత మంది జనాభా కలరు. ఎన్ని మూగ జీవాలు ఉన్నాయి.

రాబోయే 10, 20 సంవత్సరాల కాలంలో ఇంకెంత మంది జనాభా పెరగవచ్చు అనే ముందు చూపు లేకుండా మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. తద్వారా ఈ పథకం ఉన్నా మంచినీటి సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన పైపులైను స్థానంలో ఇంకా పెద్దది అంటే 15 ఇంచులు ఉండే లైను వేసి ఉంటే ప్రజలకు పుష్కలంగా నీరు అందేది అని పలువురు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఉన్న పైపులైన్‌ను తొలగించి మరో పైపులైను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వానికి ఎంత నష్టమో. ఈ విషయం అప్పటి అధికారులకు తెలియదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల ఇప్పటికీ ప్రజలు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.

విద్యుత్ కొరత వల్ల నీటిని అందించలేకపోతున్నాం

వెలిగల్లు ప్రాజెక్టు నుంచి ఐదు ఇంచుల పైపులైన్ ద్వారా పేరంపల్లె నుంచి నూలివీడు వరకు ప్రస్తుతం మెయిన్ రోడ్లకు దగ్గరలోని పల్లెలు మంచినీటిని అందిస్తున్నాము. కానీ ప్రస్తుతం పగలు 5 గంటలు, రాత్రి రెండు గంటలు విద్యుత్ సరఫరా అవుతున్నది. అందువల్ల పూర్తి స్థాయిలో ప్రజలు నీటిని అందించలేకపోతున్నాము. కానీ ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నాము. అవసరమైతే మరిన్ని ట్యాంకర్లు పెంచడానికి సిద్ధంగా ఉన్నాము.

- క్రిష్ణయ్య, ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్, గాలివీడు

పైపులైను ఉన్నా లేనట్లే

వెలిగల్లు ప్రాజెక్టు నుంచి పేరంపల్లె, గుండ్లచెరువు, నూలివీడుకు మంచినీటిని అందిస్తున్న పైపులైను మంచినీటి పథకం ఉన్నా లేనట్లే. ఈ పథకం ద్వారా వేయబడిన పైపులైనులు చాలా తక్కువ. ఇందులో నుంచి మంచినీరు ప్రజలకు ఏ కోశాన చాలడం లేదు. పైపులైను వేయక ముందు ఎలాంటి నీటి కష్టాలను ఎదుర్కొంటున్నాము. ప్రస్తుతం కూడా అలాంటి నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ముందుచూపుతో వ్యవహరించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలి.



-వేల్పుల జనార్ధన్, కొండ్రెడ్డిగారిపల్లె, నూలివీడు


జాతీయ తైక్వాండో పోటీలకు పూజిత

రైల్వేకోడూరు, అక్టోబరు 10: జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు రైల్వేకోడూరుకు ప్రభుత్వ హైస్కూలులో 8వ తరగతి చదువుతున్న జె.పూజిత ఎంపికైనట్లు ఆర్‌ఎస్ స్పోర్ట్స్ క్లబ్ కోచ్ హస్తి రవిశంకర్‌రాజు తెలిపారు. 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 బాలికల విభాగంలో పూజిత బంగారు పతకాన్ని సాధించడంతో నవంబరులో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విదీస్ ప్రాంతంలో నిర్వహించే జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.


బంగారు పతకంతో పూజిత

కుక్క కాటుకు మహిళ మృతి

రైల్వేకోడూరు(రూరల్) అక్టోబరు 10: మండలంలోని బుడుగుంటపల్లె పంచాయతీలోని వికాస్‌నగర్‌లో ఉంటున్న మునిలక్ష్మి (35) కుక్కకాటుతో మృతి చెందింది. మునిలక్ష్మి కొంత కాలంగా కుక్కను పెంచుకుంటోంది. ఇటీవల కుక్క కరవడంతో ఆసుపత్రికి వెళ్లకుండా ఇంట్లోనే వైద్యం చేసుకుంది. వారం రోజుల క్రితం పరిస్థితి విషమించడంతో బంధువులు తిరుపతికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది.



బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మాడబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 198091

జ్యోతిష్యం చెప్పబడును
సమ్మక్క - సారక్క పూజారి కోయదొర లక్ష్మణరాజు ఫేస్ రీడింగ్ (ముఖము చూచి జ్యోతిష్యం) చెప్పబడును. సంప్రదించండి: సెల్: 63696 84174
Ajc-202500

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

రైలుకింద పడి యువకుడు మృతి

అట్లూరు, అక్టోబరు 10: వేమలూరు ఎస్సీ కాలనీ వాసి నడివీధి నవీన్ (20) కనుమలోపల్లె సమీపంలో బుధవారం రాత్రి రైలుకింద పడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు నిర్ధారించారని మృతుడి బంధువులు తెలిపారు. బంధువుల వివరాల మేరకు... మృతుడు నవీన్ జేబులో లవ్ లెటరు ఉన్నట్లు గమనించారని, ఆ లెటరు పోలీసులు తీసుకోవడం చూశామన్నారు. మృతుడికి తల్లి ఈశ్వరమ్మ, ముగ్గురు అక్కాచెల్లెల్లు ఉన్నారు. బుధవారం మృతుడికి పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని అప్పగించగా గురువారం సొంత గ్రామంలో అంత్యక్రియలు జరిపినట్లు బంధువులు తెలిపారు. చేతికందివచ్చిన కుమారుడు చనిపోవడంతో కన్నీరుమున్నీరయ్యారు.


నవీన్ (ఫైల్)

విద్యుత్ తీగలు తగిలి పశువు మృతి

బి.కోడూరు, అక్టోబరు 10: తువ్వపల్లె వాసి పత్తిపాటి చిన్నగురయ్యకు చెందిన బర్రె 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మేత కోసం బయటికి తోలడంతో పొలాల్లో మేస్తున్న బర్రెకు విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో బర్రె మృతి చెందిందని రైతు చిన్నగురయ్య వాపోయాడు. రూ.60 వేల చేసే బర్రె మృతి చెందిందని, అధికారులు స్పందించి ఆదుకోవాలని వాపోయాడు.


మృతి చెందిన బర్రె

కడప రవీంద్రనగర్‌లో చోరీ

- నాలుగు తులాల బంగారు, అర కిలో వెండి అపహరణ

కడప (క్రైం), అక్టోబరు 10: కడప నగరం రవీంద్రనగర్‌కు చెందిన ఓ ఇంట్లో దొంగలు పడి బంగారు, వెండి వస్తువులు అపహరించినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. వారి వివరాలకు మేరకు... రవీంద్రనగర్‌కు చెందిన శ్రీనివాసులు ఈనెల 8వ తేదీ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. తిరిగి గురువారం కడపకు చేరుకుని ఇంటికి వచ్చి చూసే సరికి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారు నగలు, అరకిలో వెండి వస్తువులు దొంగలు అపహరించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వరకట్న వేధింపుల కేసులో జైలు శిక్ష

గాలివీడు, అక్టోబరు 10: వరకట్నం వేధింపుల కేసులో ఒక వ్యక్తి ఆరు నెలలు జైలు శిక్ష, ఐదు వేలు రూపాయలు జరిమానా విధిస్తూ లక్కిరెడ్డిపల్లె జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ షైజున్నీషా తీర్పు ఇచ్చినట్లు సీఐ టీవీ కొండారెడ్డి తెలిపారు. సీఐ కథనం మేరకు.. నూలివీడుకు చెందిన అవలకుంట శశికళ అనే యువతి ఫిర్యాదు మేరకు ఆమె భర్త దేరంగుల రామకృష్ణ మరో ఇద్దరిపై 2018 మే 20న గాలివీడు పోలీస్‌స్టేషన్‌లో వరకట్నం వేధింపుల కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన లక్కిరెడ్డిపల్లె జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గురువారం తీర్పు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో ఏపీపీ ఆకుల సుధారాణి, పోలీసుల కృషి, సహకారం వల్ల నిందితులకు శిక్ష పడిందని తెలిపారు. శిక్ష పడిన రామకృష్ణను సబ్‌జైలుకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

పథకాలను రైతులకు చేరవేయాలి

జిల్లా వ్యవసాయశాఖాధికారి చంద్రానాయక్

రైల్వేకోడూరు, అక్టోబరు 10: వ్యవసాయ శాఖలో ఉన్న పథకాలను రైతులకు చేరవేసే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్ తెలిపారు. గురువారం రైల్వేకోడూరు మండల సభా భవనంలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ మొదలవుతున్నందున రైతులకు వ్యవసాయశాఖ ద్వారా ఏయే పథకాలు ఉన్నాయో తెలియజేయాలన్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా యూరియా, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు పండించే పంటలను సిబ్బంది నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రైతుల పొలాలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ ఉప సంచాలకులు కవిత మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అందరూ సిబ్బంది పొలం పిలుస్తోంది కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరాజుపేట ఉద్యాన పరిశోధనాస్థానం శాస్త్రవేత్త సందీప్‌కుమార్ మాట్లాడుతూ అరటి, బొప్పాయి పంటల సాగులో సమస్యలు, వాటికి చేపట్టాల్సిన పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయశాఖ అధికారి సుధాకర్, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం టెక్నికల్ ఏవో మోహన్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చంద్రానాయక్

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


శిక్షణ పొందుతున్న అధికారులతో సుధాకర్‌రెడ్డి

కడప రూరల్, అక్టోబరు 10 : ఏపీ గ్రామీణాభివృద్ధి శిక్షణ సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణను ఉమ్మడి కడప జిల్లాలోని ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు, డీఎల్డీఓలు సద్వినియోగం చేసుకోవాలని డీపీఆర్సీ ప్రిన్సిపాల్ మన్నారు సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం జడ్పీ కార్యాలయ ఆవరణంలోని డీపీఆర్సీ భవనంలో రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీల పాత్ర కీలకమన్నారు. ఈ మేరకు వారికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా అమలయ్యే సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి పల్లె సీమల ప్రగతికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో పూర్వపు డీపీఓ ప్రభాకర్‌రెడ్డి, డీపీఆర్సీ ఏఓ నాగభూషణం, ఆయా మండలాల ఎంపీడీఓలు, ఈఓపీఆర్డీలు పాల్గొన్నారు.

సిద్దవటం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీకొన్న లారీ.. సంఘటనా స్థలంలోనే ఇరువురు మృతి

రాజంపేట, అక్టోబరు 10 : సిద్దవటం మండలంలోని మాధవరం ఎస్కేనగర్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మహిళలు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి ఆటోను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇరువురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్, మరో చిన్నారి తీవ్రంగా గాయపడగా వారిని రిమ్స్‌కు తరలించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిసింది.


ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న ఆటో

ఐదేళ్ల డిగ్రీ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు

కడప (ఎర్రముక్కపల్లె), అక్టోబరు 10 : వైవీయూ పోస్టుగ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ అర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్‌ఫర్మేటిక్ ఫైన్ ఆర్ట్స్ బీకాం హానర్స్ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంచాలకులు ప్రొఫెసరు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. ఈ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఆర్ట్స్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించినవారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 12లోపు యూనివర్సిటీలో గల ఏపీజే అబ్దుల్‌కలాం గ్రంథాలయ ప్రాంగణంలోని సంచాలకుల కార్యాలయంలో అన్ని రకాల అర్హత పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు ఎం.శివశంకర్, 89855 97928, రాజేశ్ 9014046537, వెంకటేశ్ 9010014304 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

చిరుత పట్టివేతకు పకడ్బందీ చర్యలు

చిట్వేలి, అక్టోబరు 10 : చిరుత పట్టివేతకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నాం... ఎవరూ భయపడవద్దని చెర్లోపల్లె గ్రామస్థులకు ఫారెస్ట్ రేంజర్ ధీరజ్ భరోసా ఇచ్చారు. ఈ మేరకు గురువారం కోడూరు సబ్ డీఎఫ్‌వో సుబ్బరాజుతో కలిసి చెర్లోపల్లె ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఉన్న చెర్లోపల్లె పరిసరాల్లో చిరుత సంచరిస్తుండడం, ఒక మేకను చంపి తినడం జరిగిందన్నారు. దీంతో గ్రామస్థులు ఈ విషయాన్ని తమ దృష్టికి తెచ్చారన్నారు. గ్రామ పరిసరాల్లో చిరుతను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రొటెక్షన్ వాచర్‌లు, సిబ్బందితో పహారా పెట్టామని, టపాసులు కూడా పేల్చామన్నారు. అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రజలు భయపడవద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో శ్రీనివాసులు, ఎస్‌బీవోలు, ఏబీవోలు పాల్గొన్నారు.


చెర్లోపల్లెను పరిశీలిస్తున్న అటవీ అధికారులు

కడప ఏఆర్ అదనపు ఎస్పీగా రమణయ్య

కడప (క్రైం), అక్టోబరు 10 : కడప జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) అదనపు ఎస్పీగా రమణయ్యను బదిలీ చేస్తూ గురువారం పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈయన తిరుపతి ఏఆర్ డీఎస్పీగా పనిచేస్తున్నారు. రమణయ్యకు ఏఎస్పీగా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న క్రిష్టారావును ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ చేశారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

కడప (క్రైం), అక్టోబరు 10 : కడప నగరం దొరల గోరీ వద్ద గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు. సీఐ వివరాల మేరకు కడప మోచంపేటకు చెందిన ముక్తియార్, రాయచోటి పట్టణానికి చెందిన కమాలుల్లా, నజీబ్‌జాన్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వదోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆవశ్యక ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను అక్టోబర్ 21, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అదోని	
068705015002	[illegible]
068705018150	[illegible]
068705018854	[illegible]
068705019296	[illegible]
068705018529	[illegible]
శాఖ పేరు: [illegible]	
053505014910	[illegible]
శాఖ పేరు: అనంతపూర్	
043905017936	[illegible]
043905018283	[illegible]
043905017245	[illegible]
043905017799	[illegible]
శాఖ పేరు: [illegible]	
067705016761	[illegible]
067705013850	[illegible]
శాఖ పేరు: [illegible]	
306705000432	షేక్ ఖాజా హుస్సేన్
306705000479	షేక్ ఖాజా హుస్సేన్
[illegible]	[illegible]
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247705001802	[illegible]
శాఖ పేరు: [illegible]	
306905000510	[illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
752405000270	[illegible]
శాఖ పేరు: కర్నూలు	
027905019883	[illegible]
027905017155	[illegible]
027905019340	[illegible]
శాఖ పేరు: [illegible]	
756705001659	[illegible]
శాఖ పేరు: [illegible]	
325305001766	[illegible]
375305001879	[illegible]
శాఖ పేరు: [illegible]	
069405008289	[illegible]
069405011698	[illegible]
069405010066	[illegible]
శాఖ పేరు: [illegible]	
400205002474	[illegible]
శాఖ పేరు: [illegible]	
363105002431	[illegible]
[illegible]	[illegible]
630905039904	[illegible]
630905040224	ఎ.గోవిందరెడ్డి
630905039908	[illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: తిరుపతి -[illegible] రోడ్	
253705002739	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - [illegible]	
437905000709	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - [illegible]	
036505006853	[illegible]
శాఖ పేరు: విజయనగరం	
070205006198	[illegible]
070205006328	[illegible]
శాఖ పేరు: [illegible]	
307205001738	[illegible]
307205002581	[illegible]
శాఖ పేరు: [illegible]	
069505011590	[illegible]
069505012201	[illegible]
శాఖ పేరు: బెంగళూరు - [illegible]	
369805002043	[illegible]
[illegible]	[illegible]
శాఖ పేరు: వరంగల్	
020105011870	[illegible]
020105012618	[illegible]

తేదీ: 11.10.2024
ప్రదేశము : అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు, తూర్పు గోదావరి, కాకినాడ, కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, వైఎస్సార్, అన్నమయ్య, కరీంనగర్, నిజామాబాద్, నిజామాబాద్, జనగామ, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, సిద్దిపేట
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్‌లో అన్నిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉంటే అదే" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఎటువంటి అవలంబన లేని" ప్రాతిపదికన తేదీ: **21 అక్టోబర్, 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు (ఇ-వేలం సమయం)** ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxxx0224	గులపాలెం కళ్యాణ్	91138.74	22-జూన్-24	20.6	18
2	కోడూరు AP	xxxxxxxxxxxxx2402	కొండూరు రాజేష్	69450	22-జూన్-24	16.5	14.6
3	కోడూరు AP	xxxxxxxxxxxxx6687	కొండూరు రాజేష్	54973	22-జూన్-24	12	10.44
4	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxxx4253	సయ్యద్ ముస్తాక్ అహ్మద్	236857	24-సెప్టెంబర్-24	51.8	45.8
5	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxxx4030	బిల్లా శిరీష	135998	24-సెప్టెంబర్-24	29.8	27
6	కోడూరు AP	xxxxxxxxxxxxx3049	కొండూరు రాజేష్	132709	24-సెప్టెంబర్-24	26.65	24.55
7	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxxx1918	కొప్పోలు అంబిక	108946.63	24-సెప్టెంబర్-24	28	24.4
8	రాయచోటి KDA AP	xxxxxxxxxxxxx0692	మస్తిద్ షేక్ అబ్దుల్ హఫీజ్ ఫైజాన్	1362349.4	24-సెప్టెంబర్-24	304.2	290
9	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx4995	బోలూరు బాలాజీ	276841.72	24-సెప్టెంబర్-24	58.3	54.3
10	కోడూరు AP	xxxxxxxxxxxx3730	పెరుగు దివ్య	57048	24-సెప్టెంబర్-24	14.65	11.65
11	ప్రొద్దుటూరు [AP]	xxxxxxxxxxxx2935	పిలూరు రమేష్	75000	30-జులై-24	18.9	18.5
12	కోడూరు AP	xxxxxxxxxxxx1298	పత్తూరి శివయ్య	54900	04-ఆగస్టు-24	15.42	13.58
13	కడప [AP]	xxxxxxxxxxxx6830	పామిశెట్టి హరి	55715	22-జూన్-24	12.9	12.9
14	కడప [AP]	xxxxxxxxxxxxx3055	దిబ్బగుండ్ల అఖిల్ వర్మ	101900	24-సెప్టెంబర్-24	25.6	25
15	ప్రకాశ్‌నగర్ AP	xxxxxxxxxxxxx9131	ప్రసాద్ బి	109434	30-జులై-24	24.3	24
16	కడప [AP]	xxxxxxxxxxxxx4154	సిరసాల నరేష్	74368	26-ఆగస్టు-24	20.8	15

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) మ.12.30 గం. నుండి మ.3.30 గం. (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవి ఇవ్వబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.
ప్రదేశం : కడప + అన్నమయ్య
అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఫ్రీహోల్డ్ భూముల సర్వే సమగ్రంగా చేపట్టండి


పెద్దతిప్పసముద్రం అక్టోబర్ 10 : ఫ్రీహోల్డ్ భూములను సమగ్రంగా సర్వే చేపట్టి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి రికార్డులను పక్కాగా తయారు చేయాలని హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన పెద్దతిప్పసముద్రం తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయంలోని ఫ్రీహోల్డ్‌కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన బూర్లపల్లె రెవెన్యూ గ్రామంలోని సర్వేనంబర్ 265/2లో ఉన్న ఫ్రీహోల్డ్ భూమిలో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. తహశీల్దార్ శ్రీరాములు నాయక్, డిప్యూటీ తహశీల్దార్ దనుంజయ, విద్యాసాగర్, ఆర్ఐ బాలాజీ, వీఆర్వోలు పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే

రామసముద్రం, అక్టోబరు 10:గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మండలంలోని అజ్జంరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్త మోడెం సిద్దప్ప ఎమ్మెల్యేకు తీర్థప్రసా దాలు అందించి, శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అజ్జంరెడ్డిపల్లె గ్రామస్థులు పలువురు టీడీపీలో చేరగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఈనెల 14 నుంచి మొదటి విడతగా రూ.3కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రూ.80లక్షలతో చెంబకూరు సమీపంలోని గట్టు వేంకటేశ్వరస్వామి ఆలయానికి, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాళీశ్వరస్వామి కొండకు రూ.2కోట్లతో రోడ్డు వేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు జునైద్ అక్బర్, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, లోకనాథ్‌రాజు, భాస్కర్‌రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ రెడ్డెప్పరెడ్డి, మాలమహానాడు మండల అధ్యక్షుడు కృష్ణప్ప, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజి, మాజీ సర్పంచ్ శివన్న పాల్గొన్నారు.

మహాకనకదుర్గ.. విజయకనకదుర్గ

● దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు ● వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ● భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు



దుర్గాదేవిగా కలికిరి వాసవీమాత | దుర్గాదేవిగా కలకడ చౌడేశ్వరి అమ్మవారు | దుర్గాదేవిగా వాల్మీకిపురం సత్యమ్మ తల్లి | దుర్గామాతాదేవి నిమ్మనపల్లె మాతమ్మతల్లి | మహిషాసురమర్దినిగా కురబలకోట అమ్మవారు | ముత్యాల అలంకరణలో మదనపల్లె నరసింహుడు | దుర్గాదేవి అవతారంలో కలికిరి ఎల్లమ్మ

మదనపల్లె అర్బన్, అక్టోబరు10: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 'మహాకనకదుర్గ..విజయకనకదుర్గ'గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా గురువారం ఏడో రోజు స్థానిక కోర్టులో వెలసిన గంగమ్మతల్లి, నీరుగట్టువారిపల్లెలో చౌడేశ్వరీదేవి మహిషాసురమర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చౌడేశ్వరీ మాతను స్థానిక ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తన పార్టీ నాయకులతో కలిసి దర్శనం చేసుకున్నారు. దేవతా నగర్‌లోని రాజరాజేశ్వరీ దేవి అమ్మవారు దుర్గామాతగా, దేవళం వీధిలోని సోమేశ్వర స్వామి ఆలయంలో బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. వాసవీ భవనంలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో దర్శనమిచ్చారు. అనపగుట్ట శ్రీవారి నగర్‌లోని అభయ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలోముత్యాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

తంబళ్లపల్లెలో: తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శివాలయంలో కొలువుదీరిన పార్వతీదేవి అమ్మవారు గురువారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ ఎం.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కురబలకోటలో: దసరాశరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కన్యకా పరమేశ్వరీ అమ్మవారు మహిషాసురమర్దిని అలంకరణలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

గుర్రంకొండలో:గుర్రంకొండ మండలం చెర్లోపల్లె రెడ్డెమ్మ అమ్మవారు గురువారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే గుర్రంకొండ పోలేరమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా కరుణిం చారు.. కార్యక్రమంలో ఈవో మంజుల పాల్గొన్నారు.

కలకడలో:మండలంలోని కోన గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా గురువారం భక్తులను కరుణించారు.

నిమ్మనపల్లిలో: దసరా నవరాత్రుల సందర్భంగా నిమ్మనపల్లి పంచా యతి పెద్దమాదిగపల్లి వెలసిన మాతమ్మతల్లి ఆలయంలో ఏడవరోజు దుర్గామాతాగా అమ్మవారు భక్తులకు దర్శనమించ్చారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

వాల్మీకిపురంలో: మండలం వ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గండబోయనపల్లె సత్యమ్మతల్లి ఆలయం, నల్లవీరగంగాభవాని ఆలయం, బజారువీధిలోని కన్యకాపరమేశ్వరి ఆలయం, చింతపర్తి వాసవీ అమ్మవారి ఆలయం, గొల్లపల్లెలోని విరూపాక్షమ్మతల్లి గురువారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చా రు. కోనేటివీధి శివాలయంలో మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు.

కలికిరిలో: కలికిరి పట్టణంలోని కన్యకాపరమేశ్వరిదేవి గురువారం దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ దేవత ఎల్లమ్మను దుర్గాదేవి అలంకరణలో నిర్వాహకులు తీర్చిదిద్దారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

మదనపల్లె అర్బన్, అక్టోబరు10: మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లె కదిరి రోడ్డులో ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే కదిరిరోడ్డులో నేషనల్ హైవే రోడ్డులో అధికారులతో కలిసి ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్కడ మలుపులు ఎక్కువగా ఉన్నాయని, ఆక్రమణలతో రోడ్డు కనపడక ప్రమాదాలు సంభవిస్తున్నట్లు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు రోడ్డు భవణాల శాఖ , ట్రాన్స్‌కో , రెవెన్యూ అధికారులతో చర్చించి ఆక్రమణలు తొలగించి రోడ్డు వెడల్పు చేయడానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ, నేషనల్ హైవే ఏఈ అధికారులు పాల్గొన్నారు.

రైలు కింద పడి యువకుడి దుర్మరణం

పీలేరు, అక్టోబరు 10: పీలేరు పట్టణం మోడల్ కాలనీకి చెందిన భాను(22) అనే యువకుడు గురువారం రైలు కింద పడి దుర్మరణం చెందాడు. మోడల్ కాలనీకి చెందిన సహదేవ, రెడ్డమ్మ దంపతుల కుమారుడైన భాను, ఇటీవల తలపుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మతిస్థిమితం కోల్పోయాడు. ఈ నేపథ్యంలో గురువారం పాకాల నుంచి ధర్మవరం వెళుతున్న ప్యాసింజర్ రైలు కిందపడి మృతి చెందాడు. స్థానికులు అతను మృతి చెందిన విషయం గు ర్తించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా సంఘటనా స్థలానికి చేరుకుని మృతిపై రైల్వేపోలీసులకు సమాచారమిచ్చారు.

ఎరువుల దుకాణాలపై దాడులు

బి.కొత్తకోట, అక్టోబరు 10: ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదులపై వ్యవసాయాధికారులు మండలంలో దాడులు నిర్వహించారు. గట్టు గ్రామంలోని రెండు దుకాణాలలో యూరియాను అధిక ధరలకు విక్రయించడమే కాకుండా దానికి అదనంగా గుళికలమందును సైతం కొనుగోలు చేయాలంటూ బలవంతపు విక్రయాలపై బాధితరైతులు ఫిర్యాదులు చేశారు. దీంతో గురువారం మదనపల్లె వ్యవసాయశాఖ ఉపసంచాలకులు శివశంకర్, బి.కొత్తకోట వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌లు మంజునాథ ఫర్టిలైజర్స్, వినాయక ఫర్టిలైజర్స్ లలో రికార్డులు సరిగా మెయింటెనెన్స్ చేయక పోవడంతో సరైన రసీదులు ఇవ్వడం లేదని తేలడంతో ఈ షాపు లైసెన్సును 15 రోజులపాటు సస్పెండ్ చేశారు. అదే విధంగా ఎరువుల దుకాణాలలో సైతం అక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని ఆ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామి ఏడీఏ శివశంకర్ తెలిపారు.

స్వర్ణకుమారి హత్య కేసులో మరో నిందితురాలు అరెస్టు

మదనపల్లె అర్బన్, అక్టోబరు10: ఇటీవల మదనపల్లె మండలం, జగన్ కాలనీలో సీఐ నాగేంద్రప్రసాద్ తల్లి స్వర్ణకుమారిని హత్య కేసులో మరో నిందితురాలు బండి వెంకటేశ్ తల్లి ఎల్లమ్మను గురువారం అరెస్టు చేసినట్లు తాలుకా సీఐ, కళా వెంకటరమణ తెలిపారు. ఆమె వద్ద ఉన్న సెల్‌ఫోన్, ఆమె ఇంట్లో ఉంచిన రూ.లక్ష నగదును పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

కురబలకోట, అక్టోబరు 10: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కురబలకోట జడ్పీ హైస్కూల్ క్రీడామైదానంలో నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

తప్పిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యం

కలికిరి, అక్టోబరు 10: వారం రోజులుగా కనపడకుండా పోయిన మర్రిపల్లె హరినాథ (47)అనే వ్యక్తి గురువారం చెరువులో మృత దేహమై కనిపించాడు. కలికిరి పోలీసు ఇన్‌స్పెక్టరు రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ వీర్లపల్లెవాండ్లపల్లెకు చెందిన మర్రిపల్లె హరినాథ వారం రోజు లుగా కనపడకపోవడంతో అతని అన్న మర్రిపల్లె కృష్ణయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల దర్యాప్తులో కలికిరి పట్టణం టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రాంతంలో నివసించే అల్లాబక్ష తదితరులు కలిసి హరినాథను కొబ్బరి కాయలు కోయడానికి తీసుకెళ్ళినట్లు తేలింది. పోలీసులు అల్లాబక్షను అదుపులోకి తీసు కుని విచారించగా కొబ్బరి చెట్టు నుంచి కాయలు కోసే క్రమంలో హరినాథ పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడని వెల్లడించాడు. మృత దేహాన్ని పీలేరు మండలం బాలంవారిపల్లె ప్రాజెక్టు నీటిలో పడేసి వచ్చినట్లు అల్లాబక్ష అంగీకరించినట్లు సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ కొండప్ప కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంగమ్మకు బంగారు కిరీటం

మదనపల్లె అర్బన్ అక్టోబరు10: స్థానిక కోర్టులో వెలసిన కోర్టులో గంగమ్మకు విజయదశమి రోజున బంగారు కిరీటం అలంకరించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గురువారం ఆలయంలో విలేకర్ల సమావేశంలో ఆలయకమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయకమిటీ సభ్యులు, భక్తులుతో తయారు చేసిన బంగారు కిరీటాన్ని విజయదశమి రోజు గంగమ్మకు అలంకరణచేసి భక్తులకు దర్శనం కల్పించనున్నామన్నారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యర్థుల దాడిలో తండ్రీకొడుకులకు తీవ్ర గాయాలు

కురబలకోట, అక్టోబరు 10: ప్రత్యర్థుల దాడిలో తండ్రీకొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని నంది రెడ్డిగారిపల్లె పంచాయతీ వడ్డిపల్లెకు చెందిన శ్రీనివాసులు(52), మధు(26)లపై అదే గ్రామానికి చెందిన సమీప బంధువు ప్రత్యర్థి నారాయణ రాడ్‌తో దాడి చేసి గాయపరిచాడు. గాయపడ్డ వారిని 108సాయంతో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ కేసు నమోదు చేశారు

వ్యక్తి ఆత్మహత్య

నిమ్మనపల్లి, అక్టోబరు 10: రాచవేటివారిపల్లి పంచాయతి గొల్లపల్లికి చెందిన రమేష్(23) విషంతాగి ఆత్మ హత్య చేసుకొన్నాడు. గమనించిన కుటుంబీకులు మదనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేస్తామని తెలిపారు.

సబ్సిడీ టమోటాలకు భలే గిరాకీ!

పీలేరు, అక్టోబరు 10: సబ్సిడీ ధరపై ప్రభుత్వం సరఫరా చేసిన టమోటాలకు గురువారం పీలేరులో భలే గిరాకీ ఏర్పడింది. బహిరంగ మార్కెట్‌లో కిలో టమోటాలు రూ.70 నుంచి రూ.90లు పలుకుతున్న విషయం తెలిసిందే. దసరా పండుగ సందర్భంగా నిత్యావసర సరుకులు, కూరగాయాల ధరలను తగ్గించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మదనపల్లె, రాయచోటి పట్టణాల్లోని రైతు బజార్‌లలో సబ్సిడీ ధరలకు పలు కూరగాయలు, నూనె అందిస్తోంది. అందులో భాగంగా మార్కెటింగ్ శాఖ గురువారం పీలేరులోని మార్కెట్ కమిటీ వద్ద కిలో టమోటాలు రూ.35లతో విక్రయ కేంద్రం ఏర్పాటు చేసింది. దీంతో ప్రజలు టమోటాలను కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. గురువారం ఒక్కరోజే పీలేరులో మూడు టన్నుల టమోటాలు అమ్ముడయ్యాయి. జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడీ త్యాగరాజు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా అమ్మకాలను పర్యవేక్షించారు. అందరికీ అందుబాటులో పెట్టాలన్న ఆలోచనతో ఒక వ్యక్తికి మూడు కిలోల టమోటాలు విక్రయించారు. టమోటాల మాదిరిగానే పీలేరు లో సబ్సిడీపై వంట నూనెను పంపిణీ చేయాలని ఏడీ త్యాగరాజుకు వినతి పత్రం అందజేశారు.















ఉపాధి పనుల్లో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలవాలి

తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి



మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

ములకలచెరువు, అక్టోబరు 10: ఉపాధి హామీ పనుల కల్పనలో తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని నియోజకవర్గ టీడీపీ నేత దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక సీఎల్ ఆర్‌సీ భవనంలో గురువారం నియోజకవర్గంలోని ఆరు మండలాల ఉపాధి సిబ్బందితో జరి గిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డులు ఉన్న కూలీలందరికి వంద రోజులు పనులు కల్పిస్తే తంబళ్లపల్లె నియోజకవర్గానికి కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్‌మెంట్ కింద రూ.130 కోట్లు అదనపు నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉపాధి పనులు పూర్తి స్థాయిలో కల్పించలేదని ధ్వజమెత్తారు. ఉపాధి పథకం కింద రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాలు, సబ్సిడీలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డ్వామా ఏపీడీ మధు బాబు, ఆరు మండలాల ఏపీవోలు నారాయణస్వామి, తిరుపాలప్ప, అంజనప్ప, వెంకటే శు, మురళి, మంజుల, ఇంజనీర్లు నాగరాజు, పవ న్‌కుమార్, మహేష్, రామన్న, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

WANTED

తిరుపతి లీలా మహల్ సర్కిల్‌లో విఘ్నేష్ టవర్స్ 501, 502 (2300) స్క్వేర్ ఫీట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు ఫుల్ ఫర్నిచర్ క్యాబిన్ అద్దెకు ఇవ్వబడును 98667 26232

AJT - X

WANTED

తిరుపతి ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీకి అనుభవం కలిగిన మార్కెటింగ్ టీం లీడర్స్ మరియు ఏజెంట్స్ కావలెను. కంపెనీకి డైరెక్ట్ : 94903 19136

AJT - 200554

డాక్యుమెంట్స్ దారిపోయినవి

నేను పి.వెంకటేశ్వర్లు తండ్రి పి.బాబు (లేట్) నా యొక్క ఇంటి సామగ్రిని బాడుగ ఇంటి నుండి సొంత ఇంటికి లారీలో మార్చునపుడు నా యొక్క ICICI, SBI, ఆంధ్రా బ్యాంక్ చెక్‌బుక్‌లు మరియు స్థిరాస్తి సర్వేనెం 260, వార్డు నెం 10 గాగల SRO రేణిగుంటలో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం. 2221/2012 మరియు 3397/2016లు తిరుచానూరు రోడ్డులో దారిపోయినవి. ఇవి ఎవ్వరికైనా దొరికినచో దయచేసి నా అడ్రసుకు చేర్చగలరు. అడ్రస్ డోర్ నెం. 10-127/19 యోగిమల్లవరం, తిరుచానూరు. ఫోన్: 83412 74116.

AJT - 196794

FLAT FOR SALE

Ready to Occupy : తిరుపతి, గొల్లవానిగుంట 150 అ. రోడ్‌లో & చెన్నై-బెంగుళూరు NH కి దగ్గర, మల్లంగుంటలో 2 BHK, 3 BHK Flats అమ్మబడును. Free Car Facility to visit. Cell : 72880 55456, 63023 03567

AJT - 4345

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్రః 7382114647

AJA- 198091

అర్చకులు కావలెను

రాజమహేంద్రవరం, ప్రక్కన ధవళేశ్వరంలో వెంచేసియున్న శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఆలయం నందు పూజా కైంకర్యములు నిర్వహించుటకు పూజా విధానము తెలిసిన అర్చకులు కావలెను. వారి అర్హతను బట్టి 8వేల నుండి 15 వేల వరకు జీతం ఇవ్వబడును. ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. సెల్: 9885008386, 6303310832

AJD:186691



పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

తగ్గిన వేరుశనగ దిగుబడులు

తంబళ్లపల్లె, అక్టోబరు 10: మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంటకు సరైన సమయంలో వర్షాలు లేక దిగుబడులు గణనీయంగా తగ్గాయి. గురువారం జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ పర్యవేక్షణలో ఏడీ శివశంకర్, ఏవో రమణకుమార్ మండలంలోని ఎద్దుల వారిపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలో వేరుశనగ దిగుబడుల అంచనా కోసం పంట కోత ప్రయోగం నిర్వహించారు. రైతు రెడ్డప్ప పొలంలో ప్రయోగాత్మకంగా పంట నూర్పిడి చేయగా 6.600 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు.

కంటిని కాపాడుకోండి

మదనపల్లె అర్బన్, అక్టోబరు10: కంటి వ్యాధుల పట్ల జాగ్రతలు తీసుకోవాలని సర్వజన బోధనాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్ రాజు అన్నారు. గురువారం ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, డాక్టర్లు పాల్గొన్నారు.



బహిరంగ ప్రకటన

ICICI Bank సమోధిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007 కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను అక్టోబర్ 21, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్చు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068705016002	దిన్నయాత వెంకటేష్
068705018158	ఆర్ అబ్దుల్ [illegible]
068705018854	ఆర్ అబ్దుల్ [illegible]
068705019296	షేక్ అబ్దుల్ రసూల్
068705018529	ఉలవ ముద్దు రంగన్న
శాఖ పేరు: అనకాపల్లి	
053505014910	[illegible]
శాఖ పేరు: అనంతపూర్	
043905017936	శివ కుమార్ పి
043905018283	పోతలయ్య గుజ్జల
043905017245	షేక్ అహ్మది దుర్నార్
043905017799	దబ్బర వంశీ కృష్ణ
శాఖ పేరు: అనపర్తి	
067705016761	ముద్రగడ రామారావు
067705013850	ఇందపల్లి అప్పారావు
శాఖ పేరు: భూపాల్ నగర్	
306705000432	షేక్ ఖాజా హుస్సేన్
306705000479	షేక్ ఖాజా హుస్సేన్
శాఖ పేరు: [illegible]	
395605002719	[illegible]
శాఖ పేరు: బొల్లవరం - నందికొట్కూరు	
306805000100	షేక్ షేక్ పాపలి
శాఖ పేరు: చిత్తూరు	
116605008267	[illegible]
శాఖ పేరు: కడప	
067405013784	పెట్లు శ్రీనాధ మూర్తి
067405013920	సింగనమల పల్లవి
067405013387	పటిగెల సద్దాంహుస్సేన్
శాఖ పేరు: గుంతకల్	
067105015553	పటాల మురళీకృష్ణ
శాఖ పేరు: [illegible]	
395405000561	శ్రీనివాసులు నాయక్
395405003615	విశ్వనాథ్
395405004133	పి.రాజశేఖర్ రెడ్డి
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247705001802	[illegible]
శాఖ పేరు: [illegible]	
306905000510	[illegible] లక్ష్మి
శాఖ పేరు: [illegible]	
752405000270	మురహరి శ్రీనాథ్
శాఖ పేరు: కర్నూలు	
027905019083	[illegible] శ్రీకాంత్
027905017155	మహమ్మద్ ముస్తార్
027905019340	షేక్ అఫ్జల్ హుస్సేన్
శాఖ పేరు: కర్నూలు - సి క్యాంప్	
756705001659	గుంపిలి కృష్ణ కుమార స్వామి
శాఖ పేరు: [illegible]	
325305001766	[illegible] శ్రీనివాస్
325305001879	బత్తుల మల్లికార్జున
శాఖ పేరు: నాయుడు పేట	
069405008289	మాధవి అన్నమనేని
069405011698	సుకేంద్ర పర్వతరెడ్డి
069405010066	వెంకటరమణయ్య పసల
శాఖ పేరు: [illegible]	
400205002474	[illegible]
శాఖ పేరు: పలమనేర్. ఆంధ్రప్రదేశ్	
363105002431	బి.చైతన్య కుమార్
శాఖ పేరు: [illegible]	
306505000925	[illegible]
శాఖ పేరు: పెద్దాపురం	
067805011338	మేటిశెట్టి జ్ఞానేశ్వరరావు
శాఖ పేరు: [illegible]	
130605006745	ఖాజీ పాషిద్ అహ్మద్
శాఖ పేరు: పుత్తూరు - ఆంధ్రప్రదేశ్	
200405006421	[illegible]
శాఖ పేరు: [illegible]	
067605010913	[illegible] సాయి రాజేష్
067605010958	మండపాకుల రాజా
శాఖ పేరు: [illegible]	
406505001467	[illegible]
శాఖ పేరు: [illegible]	
440205000823	[illegible]
440205000825	[illegible]
శాఖ పేరు: [illegible]	
130505007604	[illegible]
శాఖ పేరు: తిరుపతి	
630905038904	శ్రీ లక్ష్మి ప్రసాద్ [illegible]
630905040224	ఎ.గోవిందరెడ్డి
630905039908	ఉస్మాన్ మహమ్మద్
శాఖ పేరు: తిరుపతి -బైపాస్ రోడ్	
253705002739	శ్రీకాంత్ యలవర్తి
శాఖ పేరు: విశాఖపట్నం - కురుమనపాలెం	
437905000705	సాయి మనోహర్ [illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - రామ్‌నగర్	
036505006853	[illegible]
శాఖ పేరు: విజయనగరం	
070205006198	[illegible]
070205006328	శివరాత్రి మహాలక్ష్మి
శాఖ పేరు: [illegible]	
307205001738	[illegible]
307205002581	[illegible]
శాఖ పేరు: [illegible]	
069505011590	[illegible]
069505012201	[illegible]
శాఖ పేరు: బెంగళూరు - [illegible]	
369805002043	నీరగంటి చందన
శాఖ పేరు: బెంగళూరు - [illegible]	
317005001478	[illegible] సాయి రాజేష్
శాఖ పేరు: [illegible]	
222905000761	[illegible]
222905000746	[illegible] శ్రీకాంత్
శాఖ పేరు: హైదరాబాద్ - బొటానికల్ గార్డెన్స్	
437405000662	బి.విష్ణుసాగర్ రెడ్డి
శాఖ పేరు: [illegible]	
070305017175	[illegible]
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068905031975	[illegible]
శాఖ పేరు: మిర్యాలగూడ	
280605008187	వంగూరి గోవిందమ్మ
శాఖ పేరు: సిద్దిపేట	
069105013286	[illegible]
069105021483	మంగలపల్లి లత
శాఖ పేరు: [illegible]	
352905000829	వెముల రాజబాబు
శాఖ పేరు: వరంగల్	
020105011870	దూదేకుల షేక్ ఫక్రుద్దీన్
020105012618	బట్టంగురు రాఘవరెడ్డి

తేది: 11.10.2024
ప్రదేశము : అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు, తూర్పు గోదావరి, కాకినాడ, కర్నూలు, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, వైఎస్ఆర్, అన్నమయ్య, కరీంనగర్, నిజామాబాద్, నిజామాబాద్, కడప, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, సిద్దిపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్‌లో ఆస్తిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉంటే అదే" "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఎటువంటి అవలంబన లేని" ప్రాతిపదికన తేదీ: **21 అక్టోబర్, 2024**న **మ.12.30**గం. నుండి **మ.3.30 గం.**వరకు (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx0224	గులపాలెం కల్యాణ్	91138.74	22-జూన్-24	20.6	18
2	కోడూరు AP	xxxxxxxxxxxx2402	కొండూరు రాజేష్	69450	22-జూన్-24	16.5	14.6
3	కోడూరు AP	xxxxxxxxxxxx8687	కొండూరు రాజేష్	54973	22-జూన్-24	12	10.44
4	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx4253	సయ్యద్ ముస్తాక్ అహ్మద్	236857	24-సెప్టెంబర్-24	51.8	45.8
5	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx4030	బిల్లా శిరీష	135998	24-సెప్టెంబర్-24	29.8	27
6	కోడూరు AP	xxxxxxxxxxxx3049	కొండూరు రాజేష్	132709	24-సెప్టెంబర్-24	26.65	24.55
7	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx1918	కొప్పోలు అంబిక	108946.63	24-సెప్టెంబర్-24	28	24.4
8	రాయచోటి KDA AP	xxxxxxxxxxxx0692	షష్టిద్ షేక్ అబ్దుల్ హఫీజ్ ఫైజాన్	1362349.4	24-సెప్టెంబర్-24	304.2	290
9	రాజంపేట్ [AP]	xxxxxxxxxxxx4995	పోలూరు బాలాజీ	276841.72	24-సెప్టెంబర్-24	58.3	54.3
10	కోడూరు AP	xxxxxxxxxxx3730	పెరుగు దివ్య	57048	24-సెప్టెంబర్-24	14.65	11.65
11	ప్రొద్దటూరు [AP]	xxxxxxxxxxx2935	ఏలూరు రమేష్	75000	30-జూలై-24	18.9	18.5
12	కోడూరు AP	xxxxxxxxxxxx1298	పత్తూరి శివయ్య	54900	04-ఆగస్టు-24	15.42	13.58
13	కడప [AP]	xxxxxxxxxxx6830	పామిశెట్టి హరి	55715	22-జూన్-24	12.9	12.9
14	కడప [AP]	xxxxxxxxxxxx3055	దిబ్బుగుండ్ల అఖిల్ వర్మ	101900	24-సెప్టెంబర్-24	25.6	25
15	ప్రకాశ్‌నగర్ AP	xxxxxxxxxxxx9131	ప్రసాద్ బి	109434	30-జూలై-24	24.3	24
16	కడప [AP]	xxxxxxxxxxxx4154	సిరసాల నోష్	74368	26-ఆగస్టు-24	20.8	15

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) **మ.12.30** గం. నుండి **మ.3.30** గం. (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు దయ ఇవ్వబడిన వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.

ప్రదేశం : కడప + అన్నమయ్య | అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

